కథ

# ముసలమ్మ స్వగతం

- వలివేటి నాగచంద్రావతి

చేతిలో కర్ర నేలమీద టక్కుటక్కున తాటిస్తూ వడిగా నడిచే ప్రయత్నం చేస్తూ ఉంది గోపెమ్మ. దాదాపు ఎనభై ఏళ్ళ ముదిమి వయసు. నడుస్తూంటే సన్నగా వణుకు. అయినా ఆగకుండా జనాన్ని తప్పించుకుంటూ ముందుకు పోతూనే ఉంది.

మధ్యమధ్య అడుగులు మరీ మందగిస్తున్నయ్. కానీ- కోపం, దానిమూలంగా ఒళ్ళంతా ఆవహించిన ఆవేశం, చిత్రంగా ఆవిడ కాళ్ళకు సత్తువనిస్తున్నయ్. అలాగే ఆవిడ మెదడులో మెదుల్తున్న ఆలోచనల పరంపర కూడా చురుకు చురుగ్గా దుడుకుదుడుకుగా పరుగులు పెడుతోంది.

'బతక్కూడదు- అస్సలింక బతక్కూడదు. గడ్డిపోచ విలువన్నా లేకపోయినప్పుడు ఎందుకీ బతుకు- ఛీఛీ' అప్రయత్నంగా చెమ్మగిల్లిన కళ్ళని చెంగుతో తుడుచుకుంటూ అంతలోనే నీరియస్సయిపోయింది గోపెమ్మ. ఆ వైదేహి ఏమందీ- 'పనీ పాటా చేయలేనిదానివి ఓ మూలన కూర్చోరాదూ- కాళ్ళకడ్డంపడుతూ తిరక్కపోతే' అంటుందా - హమ్మ భడవకానా ఆనాడు నువ్వా నేనా కాళ్ళకడ్డం పడిందీ! గోపెమ్మకు ఆ 'ఆనాడు' దృశ్యం కళ్ళముందు కదలాడింది.

కబురు- కబురు వెనకాలే కారులోంచి దింపిన రెండు కళేబరాలు. ఒకటి పంచప్రాణాలూ వాడే అనుకున్న తన కన్నబిడ్డ గోపీకృష్ణది. రెండోది కోడలు దరణిది. స్నేహితుడి పెళ్ళికంటూ వెళ్ళి పరలోకానికి టికెట్టు సంపాదించుకు వచ్చారు.

ఒళ్ళుగానొళ్ళు బిడ్డడలా మాంసం ముద్ద అయి కళ్ళముందు పడి ఉంటే, దుఃఖానికి మించిన విషాదమేదో మనసును తొలిచేస్తూంటే, తనువులో ప్రాణం ఉండనూ- ఉండలేను అని గిజగిజలాడుతోంటే...

నూతివైపుకు పరిగెడుతోన్న తన పాదాలకి వైదేహే అడ్డంపడిందా రోజు. 'నానమ్మా' అని వచ్చీ రానట్టంటూ కాళ్ళకి చుట్టేసుకుంది. అప్పటికి రెండేళ్ళ పసిది వైదేహి. మాటలన్నా సరిగ్గా వచ్చేవి కాదు. దానికన్నా రెండేళ్ళు పెద్దవాడు హరి.

'కడతేరుస్తాడనుకున్న కొడుకే కడతేరిపోయాక ఇంకెవర్ని చూసుకు బతకాలిరా భగవంతుడా' అని తల్లడిల్లిపోతున్న తనని ఆ పిల్లలిద్దరూ కరుచుకుపోయారు. ఆ మెత్తటి స్పర్శలో గుండెలు అదురుతున్న భయమే కాదు- 'మమ్మల్ని విడిచిపోకూ' అన్న వేడికోలు... 'మాకోసమన్నా బతకవూ' అన్న అభ్యర్థన. ఇవన్నీ చెప్పకుండానే చెప్పినట్టనిపించి పేగు కదిలింది తనకి - అంతే! ఇంకేముంది. ఒక్క పిచ్చిబొందని కాకపోతే

వాళ్ళెప్పటికీ అలాగే 'నీవే తప్ప నితఃపరం బెరుగ...' అన్నట్టుండిపోతారని ఎలా అనుకుందీ - ఒంటిమీదికి ఏళ్ళొచ్చేకొద్దీ 'కలి' కప్పెయ్యదూ - అయితేమాత్రం ఇంత దారుణంగా మారిపోటమా?

కృతఘ్నులు... కృతఘ్నులు. ఎంత చేశాను వీళ్ళకి. నా రెక్కల్లో సత్తువంతా ధారపోశానే. కడుపున మోయకపోతేనేమి తల్లిలా రాత్రిళ్ళంతా నిద్ర కాచి వాళ్ళని జోకొట్టానే. మొహమన్నా చిట్లించుకోకుండా మలమూత్రాలు ఎత్తిపోశానే. వాళ్ళు నలతగా ఉంటే నేను బెంగపడ్డాను. వాళ్ళు నవ్వితే నేను పండగ చేసుకున్నాను. నాది, నాకు అనుకోటం మానేసి వాళ్ళకోసమే తపనపడుతూ బతికాను.

వాళ్ళుమాత్రం- ఏరు దాటాక తెప్ప తగలేసే రకాలని ఇప్పుడు తెలుస్తోందిగానీ చిన్నప్పుడు తను క్షణం కనబడకపోతే తప్పిపోయిన లేగదూడల్లాగా బిక్కమొహాలేసుకుని తనకోసం వెతుక్కునేవాళ్ళు కాదూ. కాస్త భయపడితే చాలు, పరిగెత్తుకుంటూ వచ్చి ఒళ్ళో మొహం దాచుకునేవాళ్ళు. ఆనందమొచ్చినా తనే కావాలి. మీదపడి మెడ కావిలించుకుని ముద్దులు పెట్టి మురిపించేవాళ్ళు.

ఇదిమాత్రం ఒప్పుకునే తీరాలి. వాళ్ళ పువ్వుల్లాంటి బుజ్జిబుజ్జి చేతులూ, చిట్టి బొజ్జ ఒత్తుకునేలా హత్తుకుంటే కడుపు నిండినట్టు ఎంత తృప్తిగా ఉండేదో! గోపీకృష్ణ పెద్దవాడయినాక దూరమైన ఆ అనుభవం మళ్ళీ అందినట్టు ఎంత అపురూపమనిపించేదో. అప్పటికే మధ్య వయసొచ్చేసిందయ్యె. పిల్లల్ని సాకే వయసా ఏమన్నానా- పగలంతా ఊపిరి సలపనంత పని. చచ్చేంత అలసటగా ఉన్నా సరే వాళ్ళలా హత్తుకుపోగానే నీరసమంతా చేత్తో తుడిచేసినట్టు మాయమైపోయేది. 'పోతూపోతూ నా కొడుకు వాడులేని లోటు తీరేలా నాకు రాసిచ్చిపోయిన వరాలు వీళ్ళు అచ్చంగా నావాళ్ళు. నాకన్నీ వీళ్ళే వీళ్ళకన్నీ నేనే' అనిపించి ఒళ్ళు పరవశించిపోయేది.

అదిగో ఆ దిక్కుమాలిన మైమరుపే కొంప ముంచింది. ఎంతచేస్తే మటుకు కడుపున పుట్టిన పిల్లలవుతారా అన్న ఇంగితజ్ఞానం లేకుండా చేసేసింది.

చచ్చి ఏ లోకాన ఉన్నాడో నా పెనిమిటి. ఆ మహానుభావుడు ఎంత ముందు చూపుతో హెచ్చరించాడో- 'మనవలూ మనవలూ అంటూ వెర్రిదానిలా ఒలకపోసుకోకే గోపీ. మనం కన్నవాళ్ళకయితే మన్ని చూసే బాధ్యత తెలిసుంటుంది. ఎంత చెడ్డా ఓ వేలు ఎడమే కదా వీళ్ళు ముందుముందు ఎవరి బుద్ధులెలా మారుతాయో. నా తరవాత నీకే పరిస్థితొస్తుందో. వెనకాల విత్తముంటేనే ఎవరన్నా నీకు విలువిచ్చేది, ఆదరించేదీని. నా మాట వినవే, కొంతయినా మిగుల్చుకోవే' అని చిలక్కి చెప్పినట్టు చెప్పాడు పాపం.

విన్నదా- అబ్బే. హుట్- 'నా మనవలే నా ఆస్తి. మీకు నమ్మకం లేదేమోగానీ చిల్లిగవ్వ మన చేతుల్లో లేకపోయినా సరే మన్ని నెత్తిన పెట్టుకు చూసుకుంటారు నా మనవలు. ఆ విశ్వాసం నాకుంది' అనేసింది ఆయన మాటలు దబాయించేసి.

వల్లమాలిన మమకారం కళ్ళకి పొరలా కప్పేసి- హరి పైచదువుకి ఒంటిమీదున్న బంగారం మొత్తం ఒలిచి ఇచ్చేసింది. నాలుగు పేటల చంద్రహారం, పిల్లకాసుల పేరు, మువ్వల పట్టెడ - దిట్టంగా ఎంత బావుండేవో. వైదేహికి మాత్రం తక్కువ



ఈసారి చూసిపోవటానికి కాదు- సోనాని తీసుకువెళ్ళేందుకు. వాళ్ళు దాదాపు స్టేట్స్‌లో స్థిరపడిపోయినట్లే. సోనా తల్లిదండ్రులతో విదేశాలకు వెళ్ళిపోయింది.

సూర్యభాండాన్ని పన్నీటితో నింపిన దేవత, ఆ వాసన మాత్రం మిగిల్చి ఎగిరిపోయింది. కళ్ళముందంతా చీకట్లు కమ్ముకున్నట్లని పించింది కమలమ్మకి. సోనాతోపాటు ఆనందమొక్కటే కాదు, బ్రతుకుతెరువూ పోయినట్లే కదా! సోనా లేకపోతే ఆమెకేమి పనుందిక్కడ?

"ఎక్కడికని వెడతావ్ పిచ్చిదానా. అరుణ కూడా ఈ దేశంలో లేదు. నేను నిన్ను వెళ్ళనిస్తాననే అనుకుంటున్నావా నువ్వు? నువ్వూ ఈ ఇంటి మనిషివే. మాతోపాటే ఉండాలి నువ్వు" అన్నారెంతో అభిమానంతో మాణిక్యాంబగారు. అన్నట్టుగానే కమలమ్మని ఆ తరవాత కూడా ఇంటిమనిషిలాగ చూసు కున్నారు కూడా. మంచానపడిన రావుగారి తల్లి సంరక్షణ భారం తన మీద వేసుకుని అలా ఆ ఇంట్లో స్థిరపడిపోయింది కమలమ్మ.

పది సంవత్సరాలు గడిచిపోయాయి. కాలమెప్పుడూ సాదాగా నడిచిపోదు. రాళ్ళనీ పువ్వుల్నీ విరజిమ్ముకుంటూ సాగిపోతుంది.

కారు యాక్సిడెంటులో రావుగారు మరణించారు. కొడుకు చావు కబురు వినీ వినంగానే పెద్దావిడ గుండె కాస్తా హఠాత్తుగా ఆగిపోయింది. మాణిక్యాంబగారు మంచం పట్టారు. ఇప్పుడంతా సంఘమిత్రదే హవా.

సంఘమిత్ర అధికారంలోకి వచ్చాక ఇంటి రూపురేఖలు మారిపోయాయి. పద్ధతులూ మారాయి. చివరికి ఇంటిమనిషిలా ఉన్న కమలమ్మ నివాసం కూడా బయటకు మారిపోయింది. పూర్వపు ఆదరణా, ఆయా అనీ నర్స్ అనీ అంతో ఇంతో ఉండే మర్యాదా సన్నగిల్లాయి. పనిమనిషి హోదా మాత్రం మిగిలిపోయింది.

పరిస్థితులు ఎంత గడ్డుగా మారినా కమలమ్మ మాత్రం మారలేదు. ఏ పని చెప్పినా ఎంతపని చెప్పినా తలవంచుకు చేసుకుపోతూనే ఉంటుంది. ముఖ్యంగా లేవలేని మాణిక్యాంబగారికి కుడిచెయ్యీ ఎడంచెయ్యీ అనకుండా ఆప్యాయంగా సేవ చేస్తోంది. రామచంద్రం చిరుబురులాడినా, సంఘమిత్ర అయిందానికీ కానిదానికీ పెద్దగా నోరుచేసుకుంటున్నా పెదవి మెదపదు. తనని కానట్టే దులిపేసుకుంటుంది.

"నువ్వు చేసే ఇంత బండచాకిరీకి నువ్వు తినే ఆ ఒక్కముద్దా ఎక్కడోచోట దొరక్క పోదు. ఎందుకు ఇక్కడేదో దాచిపెట్టుకున్నట్టు అన్ని మాటలంటున్నా ఈ ఇల్లే పట్టుకు పాకులాడతావ్. వెళ్ళిపో" అంటారు మాణిక్యాంబగారు కోడలి నోటిదురుసుకు బాధపడుతూ ఒక్కోసారి.

నవ్వుకుంటుంది కమలమ్మ. 'తనకంటూ మిగిలున్న ఆస్తి ఏముంది- జ్ఞాపకాలు తప్ప. అవి ఈ ఇంటితోనే గదా ముడిపడి ఉన్నయ్. వాటినొదిలేసి ఎక్కడికి పోగలదు.'

★ ★ ★

సోనా వస్తోంది. దీర్ఘమైన పది శిశిరాలు గడిచాక. 'వసంతం రాబోతోంది' అన్నట్టుగా వినిపించింది కమలమ్మకి.

అవును. ఫారిన్ వెళ్ళిపోయాక తిరిగి మళ్ళీ ఇక్కడకు రాలేదు సోనా. పరిమళ, అరవింద్ కూడా రావుగారు పోయినప్పుడు వచ్చి వెళ్ళారంతే. స్టడీస్ బ్రేకవుతాయని పిల్లల్ని తీసుకురాలేదు.

ఆ సమయంలోనే పరిమళకి రావాల్సిన పుట్టింటి ఆస్తి గురించి అరవింద్, రామచంద్రా గొడవపడ్డారు. మాటా మాటా పెరిగింది. కోపిష్టి రామచంద్రా, అహంభావంతో సంఘ మిత్రా మాట తూలారు. అంతే, పరిమళ మళ్ళీ పుట్టింటికి రాలేదు. అప్పుడప్పుడూ తల్లికి ఫోన్ చేస్తూంటుందంతే.

ఇన్నేళ్ళకి తాతగారి - అంటే, అరవింద్ తండ్రి షష్టిపూర్తి ఉత్సవానికని ఇండియా



వచ్చిందట సోనా. అక్కడి శుభకార్యం పూర్త య్యాక తిరిగి స్టేట్స్ వెళ్ళబోతూ అమ్మమ్మని చూసేందుకు ఇక్కడకు వస్తోందట. ఒక్కపూట మాత్రం ఉండి తిరిగి వెళ్ళిపోతుందట.

ఆ కబురు విన్నాక కమలమ్మకి నిద్రపడుతుందా?

★ ★ ★

గేటు తలుపు తాళం తీశారు. ఉత్సాహంగా పనిలో జొరబడింది కమలమ్మ.

పదిగంటలవుతూండగా ఇంటిముందు కారాగింది. లైట్ బ్లూకలర్ జీన్స్, డార్క్ బ్లూటాప్‌లో బంగారు పాలపిట్టలా కారు దిగింది సోనా.

వస్తూనే ముందస్తుగా రామచంద్రకీ సంఘమిత్రకీ వంగి పాదాభివందనం చేసి వాళ్ళిద్దర్నీ 'ఖుష్' చేసేసింది. కిరణ్‌కీ కిషోర్‌కీ చెయ్యందించి స్నేహం విరజిమ్మే చిరునవ్వు రువ్వుతూ 'హాయ్' చెప్పింది.

ఆ తర్వాత మాణిక్యాంబగారి గదిలోకి వెళ్ళిపోయింది. పక్కకి అతుక్కుపోయిన ఆ వృద్ధురాలిని మృదువుగా లేవనెత్తి గుండెకు హత్తుకుంది. కన్నీళ్ళు పెట్టుకున్న ఆమె కళ్ళని తుడుస్తూ తనూ కన్నీళ్ళు పెట్టుకుంది. చాలాసేపు ఏవేవో అడుగుతూ తను చెబుతూ సంఘమిత్ర టేబుల్ రెడీ చేసి భోజనానికి పిలిచేవరకూ అమ్మమ్మ చేయి నిమురుతూ అక్కడే కూర్చుండిపోయింది.

సోనా కారు దిగిన క్షణం నుంచీ తన ప్రతి కదలికనీ ఆర్తిగా చూస్తూనే ఉంది కమలమ్మ. చెప్పే ప్రతి మాటకీ బాబ్డ్‌హెయిర్ అందంగా కదిలేలా తల ఊగిస్తూ, గలగల కబుర్లు చెబుతోన్న విచ్చిన పదహారేళ్ళ పువ్వు సోనాని చూస్తోంటే, ఒకనాడు తను పెన్సిల్ గీతల్తో చేతకానట్టు గీసిన ఓ బొమ్మ, సున్నిత మైన కొన్ని అదనపు రేఖలతో, ఇంపైన వర్ణాలద్దుకుని అద్భుతమైన చిత్రంగా రూపుదిద్దుకుని ముందు నిలిచినట్టు మహదానందమనిపిస్తోందామెకి.

'తన మోకాళ్ళమీద ఉయ్యాలలూగుతూ కేరింతలు కొట్టిన చిట్టితల్లి, వీపెక్కి పడుకుని 'ఉప్పమ్మా, ఉప్పు' అంటూ పకపకలాడిన చిన్నితల్లి, తలుపుచాటున దాక్కుని తనతో దొంగాటలాడిన బంగారుతల్లి, అర్ధరాత్రివేళ ఉలిక్కిపడి కెవ్వుమంటే తన గుండెకు అదుముకుని నిద్రపుచ్చిన చిన్నారితల్లి, కాసేపు తను కనబడకపోతే 'ఆయమ్మా' అంటూ బిక్కమొహంతో ఇల్లంతా వెతుక్కున్న బుజ్జితల్లి, ఒక్కమారైనా 'ఆయమ్మా' అని దగ్గరకు రారాదా. నువ్వు గుర్తున్నావని ఒక్కమాట చెప్పరాదా' గుండె గుబగుబలాడి పోతోంది కమలమ్మకి.

ఊహుఁ, సోనా దృష్టి అటు మరలటమే లేదు. తను చాలా బిజీబిజీగా ఉంది. ఇంట్లో వాళ్ళనందర్నీ కూర్చోబెట్టి తను తెచ్చిన గిఫ్ట్‌లు అందిస్తోంది. వాళ్ళు తనకిచ్చిన కానుకలకి కృతజ్ఞతలు చెబుతోంది. తమవద్ద కు ఒకసారి వచ్చి వెళ్ళమని వాళ్ళని ఆహ్వానిస్తోంది. ఇంతవరకూ తను ఇండియా రానందుకు కారణాలు చెబుతోంది. త్వరలోనే ఈసారి మళ్ళీ వస్తానంటోంది.

సమయం గడిచిపోతోంది. తిరుగు ప్రయాణం దగ్గరపడుతోంది.

నిస్పృహ, నిరాశ నరనరాన ప్రవహించడం మూలంగా కుంగదీస్తోన్న నీరసం. బయటలాగే మనసులోనూ తగ్గిపోతున్న వెలుతురు.

"మిత్రమ్మా, ఒళ్ళు తూలుతోందెందుకో. ఇంటికి వెళ్ళిపోతున్నాను" వినిపించుకుండా లేదా అని కూడా చూడలేదు కమలమ్మ.

అడుగులు తడబడుతున్నాయ్. పక్క వీధిలో ఉన్న ఇల్లు ఎక్కడో మైళ్ళదూరాన ఉన్నట్టు ఎంతకీ రాదేం అనిపిస్తోంది.

ఎలాగో ఇంటికి చేరుకుంది. వణుకుతున్న చేతుల్తో తాళం తీయబోయింది.

వెనుక సన్నని అలికిడి. ఆ వెంటనే నడుముని రెండు చేతుల్తోనూ చుట్టిన మెత్తని స్పర్శ. వెన్నుమీద వాలినప్పుడు చెవి పక్కగా జారి చెంపకు తాకిన పట్టులాంటి జుట్టునుంచి వస్తోన్న పరిమళం. "ఆయమ్మా" గుసగుస లాడుతోన్న కమ్మని స్వరం.

పులకించిపోయింది కమలమ్మ. ★